GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శుక్రవారం- జనవరి, 17-2025 పేజీలు : 3



## హిండెన్ బర్గ్‌ను రద్దు చేస్తున్నా
### నెట్ ఆండర్సన్ ప్రకటన

**టీ మీడియా, జనవరి 16, వాషింగ్టన్ :**

అదానీ గ్రూప్ తీవ్ర ఆర్థిక అవతవకలకు పాల్పడుతోందని వెల్లడించి భారత్‌లో సంచలనం రేపిన అమెరికన్ ఇన్వెస్టిమెంట్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. సంస్థను రద్దు చేస్తున్నట్లు దాని వ్యవస్థాపకుడు నెట్ ఆండర్సన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిండెన్ బర్గ్ తన జీవితంలో ఓ అధ్యాయం మాత్రమేనని, అదే జీవితాశయం కాదని అన్నారు. సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ ఉత్సాహంగా పనిచేశామని, ఇదంతా తనకో ప్రేమకథలా అనిపిస్తోందని పేర్కొన్నారు. 2017లో పది మంది ఉద్యోగులతో ఈ సంస్థ ప్రారంభమైంది. షార్ట్‌సెల్లింగ్‌లో ఈ కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అదానీ గ్రూప్ సహా పలు కంపెనీల లావాదేవీల్లో అవతవకలను, అక్రమాలను, రహస్య కార్యకలాపాలను వెల్లడించింది.తాను హిండెన్ బర్గ్‌ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు నెట్ ఆండర్సన్ ఓ లేఖలో పేర్కొన్నారు. తాము ఎంచుకున్న ప్రణాళికలు, ఆలోచనలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి బెదిరింపులు కానీ, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు కానీ లేవని అన్నారు. ఓ నిర్దిష్టమైన సమయంలో విజయవంతమైన కెరీర్ స్వార్థపూరిత చర్యలకు దారితీస్తుందని అన్నారు. గతంలో తనను తాను నిరూపించుకోవాలని భావించానని, ఇప్పుడు కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అన్నారు. తమ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ మంచి స్థానాల్లో ఉండాలనుకుంటున్నారని అన్నారు. వారందరికి అవసరమైన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆండర్సన్ తన లేఖలో పేర్కొన్నారు.గతేడాది చివరలో సంస్థ రద్దు గురించి తన కుటుంబం, స్నేహితులు, కంపెనీ సభ్యులతో చర్చించానని అన్నారు. ఈ సంస్థను ప్రారంభించే సమయంలో సమర్థవంతంగా నిర్వహించగలనా అని అనుమానించానని, సంస్థను ప్రారంభించేందుకు అవసరమైన ఆర్థిక నేపథ్యం లేదని, బంధువులు ఎవరూ ఈ రంగంలో లేరని అన్నారు. ప్రపంచ స్థాయి ప్రజావేగు, న్యాయవాది బ్రయాన్ వుడ్ మద్దతు లేకపోతే ఈ సంస్థ విజయం సాధించేది కాదని అన్నారు. ఊహించిన దానికన్నా అధికంగా విజయం సాధించామని చెప్పుకొచ్చారు. బిలియనీర్ల సామ్రాజ్యాలను కదిలించామని, సుమారు 100 మందిపై సివిల్ లేదా క్రిమినల్ అభియోగాలు నమోదయ్యాయని అన్నారు.

# విజన్ డాక్యుమెంట్-2047తో
# గేమ్ ఛేంజర్

## ఏపీ సీఎం చంద్రబాబు
### -ఆర్థిక అసమానతలను తొలగించడమేలక్ష్యం

**టీ మీడియాజనవరి 16,విజయవాడ:**

రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండేందుకు ప్రత్యేక విజన్‌ను తీసుకొస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. పీ4 విధానం గేమ్ ఛేంజర్ కానున్నదని పేర్కొన్నారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే తమ లక్ష్యమని అన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ (పీ3) విధానంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలంటే అభివృద్ధి జరగాలి. అభివృద్ధి వల్ల సంపద వస్తుంది. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదాయం పెరిగితే పేదవారిని పైకి తీసుకురావచ్చని వివరించారు. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.

**ఎపికి పోలవరం జీవనాడి**

ఎపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు చంద్రబాబు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని, ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.

**అనాడు వద్దన్నారు..**

హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని%ొ% సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.

**జీఎస్‌డీపీ ముఖ్యం..**

"నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ- 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**మా లక్ష్యమదే**

ప్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ప్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.

**గతేడాది కంటే**

"టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03




శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారీగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ముగిసిన కేటీఆర్ విచారణ
### ఏడు గంటల పాటు సాగిన విచారణ
### ఫార్ములా ఈ రేస్ కేసు నమోదు చేసిన ఈడీ, ఏసీబీ



**టీ మీడియా, జనవరి 16, హైదరాబాద్:**

ఫార్ములా-ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ విచారణ ముగిసింది. సుమారు 7 గంటల పాటు ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఉదయం 10.40 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం 5.45 గంటలకు ముగిసిందిఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. కొందరు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే గోపినాథ్, బాల్కసుమన్, ఆర్.ఎస్.ప్రవీణ్?లను వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు.ఉదయం గచ్చిబౌలిలోని నివాసం నుంచి బయలుదేరి నేరుగా కేటీఆర్ ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్ కెనాన్ల వాహనాలు తెప్పించారు. వాస్తవానికి కేటీఆర్ ఈ నెల 7న ఆయన హాజరు కావాల్సి ఉన్నా, తాను రాలేనని కేటీఆర్ చెప్పడంతో 16న విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫార్ములా-ఈ రేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా, ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది.

**ఎస్ నెక్ట్స్ కంపెనీకి ఏసీబీ నోటీసులు**

'డిస్మస్డ్ యాజ్ విత్?డ్రాన్?గా' సుప్రీంకోర్టు ఉత్తర్వులు : దర్యాప్తులో భాగంగా ఇప్పటికే ఇదే కేసులో నిందితులుగా ఉన్న అప్పటి పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్? కుమార్, హెచ్?ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్? బీఎల్?ఎన్? రెడ్డిలను ఈడీ ఇప్పటికే విచారించింది. మరోవైపు ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్?ఐఆర్?లను కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్?ను? ఉన్నతన్యాయ స్థానం తిరస్కరించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ కేటీఆర్ వేసిన పిటిషన్?పై సైతం బుధవారం 'డిస్మిస్డ్ యాజ్ విత్?డ్రాన్?'గా ప్రకటిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపత్యంలో ఈడీ విచారణకు ప్రాధాన్యం సంతరించుకుంది.

## సుప్రీంకోర్టు జడ్జీగా -జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణస్వీకారం

**టీ మీడియా, జనవరి 16, న్యూఢిల్లీ :**



సుప్రీంకోర్టు జడ్జీగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా గురువారం ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన నియామకంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 33కి చేరింది. పూర్తి బెంచ్ కోసం మరొకరి నియామకం జరగాల్సి వుంది. జస్టిస్ చంద్రన్ గతంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 7న చంద్రన్‌ను సుప్రీంకోర్టు జడ్జీగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. జస్టిస్ చంద్రన్ 2011లో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2023 మార్చిలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

## ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు 23న రాక
### -గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ సాధ్యాసాధ్యల పరిశీలన
### -పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన
### -మంత్రితుమ్మల నాగేశ్వర రావు

**టీ మీడియా, జనవరి 16,కొత్తగూడెం :**

ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్రబృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు.

మిగతా 3 లో





## పుట్టపర్తి పరిసర ల్లో చిరుత సంచారం
### - భయాందోళనలో ప్రజలు

**టి మీడియా, జనవరి 16,సత్యసాయి :**

శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో చిరుత సంచారం కలకలం రేపింది. దీంతో బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం, గోపాలపురం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం రాత్రి అప్పస్వామి అనే రైతు అరటి తోటలోకి చిరుత పరుగులు తీయడం చూశామని గ్రామంలోని కొంత మంది యువకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు తీసి ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు.రెండు రోజులుగా చిరుత సంచారం : దీనిపై సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు రైతులు వారికి తెలిపారు. ఈ క్రమంలోనే అటవీశాఖ అధికారులు చిరుత అడుగులను పరిశీలిస్తున్నారు. స్థానికులు పొలాల్లోకి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయం అందరికీ తెలిసేలా డబ్బు చాటింపు వేయించారు.సాయంత్రం ఆరు దాటిన తర్వాత ప్రజలు బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. చిరుత గురించి ఏదైనా విషయం తెలిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని సూచించారు. అడవిలోకి మేత కోసం వెళ్లే గొర్రెల కాపరులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అటవీశాఖ అధికారులు స్పందించి ఆ చిరుతను త్వరగా పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్నికల్లో తెలంగాణ హామీలు..
### హస్తిన వాసులకు రేవంత్ రెడ్డి వరాలు
### -అధికారంలోకి వస్తే 300యూనిట్లు విద్యుత్ ఫ్రీ
### -అయిదు వందలకే గ్యాస్ సిలిండర్లు

**టి మీడియా, జనవరి 16,న్యూఢిల్లీ**

:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలనే ప్రచార అస్త్రాలుగా సంధించింది.. తెలంగాణలో రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న ఉచిత పథకాలను ఇక్కడా అమలు చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్, కాంగ్రెస్ నేతలు ఎన్నికల హామీల పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను చూసి, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణలో ఒకేసారి రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ జరగలేదని చెప్పారు. దేశంలో నిరుద్యోగం అతి పెద్ద సమస్యగా మారిందని అంటూ ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ అన్నారు..11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, .. కానీ ఇచ్చింది మాత్రం కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమేనని ఆరోపించారు. తెలంగాణలో తాము అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు, రూ.500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తెలంగాణాలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాటిలోని రెండు పథకాలను ఢిల్లీ ప్రజలకు అందిస్తామని చెప్పారు..




## అంతరిక్షంలోకి స్పేడెక్స్ డాకింగ్, ప్రయోగం
### ఇస్రో చరిత్రలో మరో ఘనత

**టీ మీడియా, జనవరి 16, నెల్లూరు:**

గత కొన్నేళ్లుగా అంతరి క్షంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో.. సంచలన విజయాలతో దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా 2025 ఏడాదిలో తొలి విజయాన్ని అందుకుంది. గతేడాది చివర్లో నింగిలోకి పంపించిన స్పెడెక్స్ ప్రయో గానికి సంబంధించి డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ స్పేస్ డాకింగ్ ప్రక్రియ సక్సెస్ అయినట్లు స్వయంగా ఇస్రో.. ట్విటర్‌లో వెల్లడించింది. ఇక అంతరిక్షంలో శాటిలైట్ల ను అనుసంధానం చేయడం చాలా క్లిష్టమైన పని కాగా.. ఇప్పటివరకు ప్రపంచంలో మూడు దేశాలు మాత్రమే.. ఈ ఘనతను సాధించాయి. తాజాగా ఇస్రో చేపట్టిన స్పేస్ డాకింగ్ పూర్తి కావడంతో ఇప్పుడు ఆ జాబితాలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది.ఇది ఒక చరిత్రాత్మక క్షణం అని ఇస్రో పేర్కొంది. 15 మీటర్ల నుంచి 3 మీటర్ల హోల్డ్ పాయింట్ వరకు ఈ డాకింగ్ పూర్తి అయినట్లు ప్రకటించింది. అత్యంత ఖచ్చితత్వంతో డాకింగ్ ప్రక్రియను ప్రారంభించగా.. అది విజయవంతంగా అనుసంధానం అయిందని పేర్కొంది. ఈ స్పేస్ డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావడంతో.. ప్రపంచంలోనే ఇలాంటి స్పేస్ డాకింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించినట్లు ఇస్రో వెల్లడించింది. భారత్ కంటే ముందు చైనా, రష్యా, అమెరికా దేశాలు స్పేస్ డాకింగ్‌లో విజయ వంతం అయ్యాయి. ఈ సందర్భంగా ఈ ప్రక్రియలో పాల్గొన్న ఇస్రో టీమ్‌కు, దేశానికి ఇస్రో శుభాకాంక్షలు తెలిపింది.



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్
### -ఎనిమిదో వేతన కమిషన్‌ను అమలు -కేబినెట్ ఆమోదం

## బైక్‌పై వచ్చి ఏటీఎం వ్యాన్‌లో డబ్బులు చోరీ

**సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులు- ఒకరు మృతి**



**టీ మీడియా, జనవరి 16, బీదర్ :**
కర్ణాటకలో పట్టపగలే అందరూ చూస్తుండగా ఓ ఏటీఎం వద్ద దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై కాల్పులకు పాల్పడ్డారు. అనంతరం రూ.93 లక్షలు ఉన్న నగదు బాక్స్?తో ఇద్దరు దొంగలు పరారయ్యారు. ఈ ఘటనలో సెక్యూరిటీ గార్డ్ ప్రాణాలను కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇద్దరు నిందితుల కోసం గాలింపు చేపట్టారు

**పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం**
గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో బీదర్ జిల్లా కలెక్టరేట్? సమీపంలోని శివాజీ చౌక్? వద్దనున్న ఎస్?బీఐ ఏటీఎంలో ఈ చోరీ జరిందని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీ ఆదారంగా, ఇద్దరు దొంగలు ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు ముందుగానే చేరుకున్నారు. ఆ ఏటీఎంలో నగదును పెట్టేందుకు వచ్చే వాహనం రాక కోసం వాళ్లిద్దరూ ఎదురు చూశారు. ఆ వాహనం వచ్చి ఆగిన తర్వాత, అందులోని డబ్బుల పెట్టెను సెక్యూరిటీ సిబ్బంది బయటికి తీశారు. ఏటీఎంలో క్యాష్‌ను లోడ్ చేసేందుకు డబ్బుల పెట్టెను తీసుకెళ్తుండగా, సెక్యూరిటీ సిబ్బందిపై దొంగలు ఆరు రౌండ్ల కాల్పులకు పాల్పడినట్లు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యింది. కాల్పులు జరిపిన అనంతరం నగదుతో కూడిన పెట్టెను దొంగలు తీసుకుని బైక్?పై పరాయ్యారని పోలీసులు తెలిపారు.

**సెక్యూరిటీ సిబ్బంది మృతి**
గాయపడిని సెక్యూరిటీ సిబ్బందిని గమనించిన అక్కడి ప్రజలు, వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో గిరి వెంకటేశ్ అనే సెక్యూరిటీ గార్డు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఏటీఎం, క్యాష్ వాహనానికి సంబంధించిన సెక్యూరిటీ గార్డులపై కారం పౌడర్‌ను స్ప్రే చేసిన తర్వాత దొంగలు ఫైరింగ్ చేసినట్లు తెలిసిందని పోలీసులు పేర్కొన్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు చెప్పారు. ఆ ఇద్దరు దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు

**-సీఎం ఫడ్నవిస్**



**టీ మీడియా, జనవరి 16, ముంబై :**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై కత్తి దాడి ఘటనతో ముంబై మరోసారి ఉలిక్కిపడింది. సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పులు, రాజకీయ నేత బాబా సిద్ధిఖీ హత్య వంటి వరుస ఘటనలు జరుగుతూ ఉండడంతో ముంబై సేఫ్ కాదంటూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహారాష్ట్రలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, వరుసగా ప్రముఖులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం ఎమర్జెన్సీ సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన సీఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఆ మూవీ నటి కంగనా రనౌత్ తో కలిసి మీడియా ముందుకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటి, రెండు సంఘటనలను చూపుతూ ముంబై ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న మెగా సిటీల్లో ముంబై అత్యంత సురక్షితమైన నగరం అని అన్నారు ఫడ్నవిస్. ముంబై ప్రతిష్టను మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :**



ఖిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో గిరిజన మహిళలు సాంప్రదాయా నృత్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సల్కలాపురం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గౌరారం, మంగనూరు రోడ్లను నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , బాధ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నిర్మాణానికి శంకుస్థాపన**
వనపర్తి నియోజకవర్గం ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో గురువారం స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా గ్రామంలోని యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మనకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , భధ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తాం..

**-సోషల్‌మీడియాకు సీఎం యోగి వార్నింగ్**

**టీ మీడియా, జనవరి 16, ప్రయాగ్‌రాజ్:**
కుంభమేళాపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఉత్తరప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో చలితీవ్రతతో 11 మంది చనిపోయారని సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలిని తట్టుకోలేక చాలామంది ఆస్పత్రుల పాలయ్యారని, అధికారులు పట్టించుకోవడం లేదని పోస్ట్ పెట్టిన లలూ యాదవ్ సంజీవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సంజీవ్ సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తగా చెప్పుకుంటున్న లలూ యాదవ్ సంజీవ్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.కుంభమేళాపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఇప్పటికే ప్రకటించారు. లక్నోలో ముఖ్యమంత్రి నైట్ షెల్టర్‌ను సందర్శించారు. దుప్పట్లు , స్వెట్లర్లను పంపిణీ చేశారు. భక్తుల్లో అశాంతిని , అలజడిని రేపేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని యోగి ఆరోపించారు.. ఇలా తప్పుడు ప్రచారం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మరోవైపు, ప్రయాగ్‌రాజ్ కుంభమేళా నాలుగో రోజుకు చేరుకుంది. భక్తులతో, సాధువులతో ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం కిటకిటలాడుతోంది. భక్తులు, స్వామీజీలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాటు చేసినట్టు సీఎం యోగి తెలిపారు. కుంభమేళా ప్రాంగణంలో వైద్య శిబిరాలు 24 గంటల పాటు పనిచేస్తునట్టు తెలిపారు. భక్తులు అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందించేందుకు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచారు. కుంభమేళాను ఇప్పటికే కోట్లాదిమంది భక్తులు సందర్శించారు.

## భారీ ఎన్‌కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి



**టీ మీడియాజనవరి 16,ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ఇంకా సెర్చ్ ఆపరేషన్ జరగుతున్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి సమచారం తెలియాల్సి ఉంది..

# పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు

**-రాజధాని పరిసరాల్లో పెరిగిన విక్రయాలు**

**-సిఆర్‌డిఏ అనుమతి లేకుండానే ప్లాట్లు**

**క్యాపిటల్‌లో నష్టపోతున్న రైతులు**

**టీ మీడియా, జనవరి 16, గుంటూరు ప్రతినిధి :**
రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లతో చెలరేగిపోతున్నారు. సిఆర్‌డిఏ నుంచి అనుమతి లేకుండానే వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేసి విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో సిఆర్‌డిఏ పరిధిలో అనధికారిక వెంచర్లు భారీగా వెలుస్తున్నాయి.రాజధానిలో భూ యజమానులు తమ భూముల ధరలను భారీగా పెంచారు. దీంతో పరిసర ప్రాంతాల్లో కొంత మంది గత కొంతకాలంగా వ్యవసాయ భూములుగా ఉన్న పొలాలను వెంచర్లుగా మార్చేస్తున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన ఈ వెంచర్లపై సిఆర్‌డిఏ అధికారులు దృష్టి సారించారు. రాజధాని పరిధిలో దాదాపు 75 అనధికారిక వెంచర్లు ఉన్నట్లు గత జులైలోనే గుర్తించారు. వీటిల్లో కొన్నింటిని కూల్చి వేయగా.. కొన్నింటిని రాజకీయ ఒత్తిడితో కూల్చకుండా వదిలేశారు. ఈ వెంచర్లలో స్వల్పంగా రోడ్లు వేసి, స్తంభాలు పాతి, జెండాలు కట్టి కొనుగోలుదారులను ఆకర్షించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు.రాజధాని గ్రామాలకు ఎటుచూసినా 40 కిలో మీటర్ల దూరంలో వెంచర్లు ఏర్పాటు అవుతున్నాయి. ప్రధానంగా మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ, అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, గుంటూరు రూరల్, పెదకాకాని, దుగ్గిరాల, వట్టిచెరకూరు, పత్తిపాడు, సత్తెనపల్లి, మేడికొండూరు, ఫిరంగిపురం, నర్సరావుపేట, యడ్లపాడు, తదితర మండలాల్లో లోతట్టు ప్రాంతాల్లోని భూముల్లో కూడా వెంచర్లు వెలుస్తున్నాయి. రాజధానిలో ధరలను విపరీతంగా పెంచడం వల్ల రాజధాని పరిసర ప్రాంతాలకు సంబంధించి కూడా అభివృద్ధి ప్రణాళికల అమలుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుండడంతో అవుటర్ రింగ్ రోడ్డు వస్తుందని, అమరావతి రైల్వే లైను వస్తుందని రియల్టర్లు కొనుగోలుదారులను నమ్మబలుకుతున్నారు. రాజధానిలో ఉన్న ధరల కంటే బయట తక్కువ ధరలు ఉండడంతో సిఆర్‌డిఏ పరిధిలోని సీడ్ క్యాపిటల్ కన్నా ఇతర గ్రామాల్లో క్రయ విక్రయాలు పెరిగాయి. దీంతో రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో కొనుగోళ్లు మందగించాయి. రాజధాని గ్రామాల్లో నెలకు 30 రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా.. రాజధానికి సమీపంలో ఉన్న ఇతర మండలాల్లో నెలకు 90 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీంతో రాజధానికి భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులు



నష్టపోతున్నారు. రాజధాని గ్రామాల్లో రిటర్నబుల్ ప్లాట్ల విక్రయానికి రైతులు కొంత సుముఖంగా ఉన్నా వారు ఆశించిన ధర రాకపోవడంతో క్రయ విక్రయాలు జరగడం లేదు. తాడికొండ, అమరావతి, క్రోసూరు, పెదకాకాని, గుంటూరు రూరల్ తదితర మండలాల్లో మాత్రం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గుంటూరు పరిసరాల్లో కార్పొరేషన్ అధికారులు ఇటీవల కొన్ని వెంచర్లను కూలగొట్టారు. నల్లపాడు, బుడంపాడు, ఏటూకూరు ప్రాంతాల్లో 40 వెంచర్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటిల్లో కొన్నింటిని కూలగొట్టారు. మరికొన్నింటిని కూల్చకుండా నోటీసులు జారీ చేసి టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులు దులుపుకొన్నారు.

## సీఎంకి సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా...

**ఎన్నిసార్లు పిలిచినా వస్తా**

**-అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు**

**-బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**టీ మీడియా, జనవరి 16, :**
ఏసీబీ లాగానే ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్? కూడా అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ అడిగిందని బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 7 గంటల పాటు కొనసాగిన ఈడీ విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారని, విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని ఈడీకి చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు.రేవంత్‌పై ఈడీ కేసు ఉందనే : తాను ఏ తప్పు చేయకున్నా చట్టాలను గౌరవించే పౌరుడిగా విచారణకు వచ్చానని, ఒక్క రూపాయి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిపై ఈడీ కేసు ఉందని, అందుకే తనపై కూడా కేసు పెట్టించారని కేటీఆర్ ఆరోపించారు. జడ్జి ముందు ప్రత్యక్ష విచారణకు సిద్ధమని, దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి రావాలని సవాల్ విసిరారు.

**నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే**
తనపై పెట్టిన కేసుల్లో లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. తనకు కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, చివరకు న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను తప్పు చేయలేదని, చేయబోనని, తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని ఈ సందర్భంగా తెలిపారు.రేవంత్‌రెడ్డికి సంక్రాంతి ఆఫర్ ఇస్తున్నా. రేవంత్ ఇద్దరం లై డిటెక్టర్ పరీక్షలు చేయించుకుందాం. లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం. లై డిటెక్టర్ పరీక్షలకు తేదీ, సమయం, స్థలం రేవంత్‌రెడ్డి ఇష్టం. మళ్లీ విచారణకు రావాలని ఈడీ చెప్పలేదు పిలిస్తే వస్తాను.



## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :**
ఖిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో గిరిజన మహిళలు సాంప్రదాయా నృత్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సల్కలాపురం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గౌరారం, మంగనూరు రోడ్లను నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధి చాటున అంతా అవినీతిమయం నడిపించారని ఎమ్మెల్యే విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని సెల్కెలాపురం గ్రామంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా పథకం అందజేస్తామని వ్యవసాయ కూలీలకు సైతం 12 వేల రూపాయలను అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , బాధ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన**
వనపర్తి నియోజకవర్గం ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో గురువారం స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా గ్రామంలోని యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మనకు ఎమ్మెల్యే సూచించారు.
గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , భధ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్



**టీ మీడియా, జనవరి 16, ఢిల్లీ:**
కేంద్ర ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. వచ్చే ఏడాది కానుకగా 8వ వేతన సంఘం అమలులోకి రానుంది. ఎనిమిదో వేతన కమిషన్‌ను అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది 2026 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు ఉద్యోగులు ఏడవ వేతన సంఘం కింద వేతనాలు పొందేవారు. దీంతో పాటు శ్రీహరికోటలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంతరిక్ష యాత్రకు ఊపునిచ్చేలా కొత్త లాంచ్ ప్యాడ్‌కు కేబినెట్ అనుమతి ఇచ్చింది.రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.8వ వేతన సంఘం అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్ర ఉద్యోగుల జీతాలు భారీగా పెరిగే అవకాశం ఉంది. దీని కింద ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కనీసం 2.86 శాతంగా నిర్ణయించబడుతుంది. ఇదే జరిగితే, ఉద్యోగుల కనీస బేసిక్ జీతంలో సంబంధిత పెరుగుదల ఉంటుంది. అది రూ.51,480 కావచ్చు. ప్రస్తుతం కనీస మూల వేతనం రూ.18000 కావడం గమనార్హం. దీనితో పాటు, పెన్షనర్లు కూడా అదే ప్రయోజనం పొందుతారు. అలాగే వారి కనీస పెన్షన్ ప్రస్తుతం ఉన్న రూ.9000 నుండి రూ.25,740కి పెరగవచ్చు.

## నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :**
ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ శంకర్ గంజ్ కాలనీలలో 14 వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి, బులియన్ మర్చంట్ అధ్యక్షులు, శ్రీనివాసులు, సెక్రెటరీ వేనాచారి 8 లక్షల రూపాయలతో 16 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ పెద్దలతో కలిసి గురువారం సాయంత్రం వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలలో,గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను ఎస్పీ కోరారు. కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం కాలనీలలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, కాలనీలలో ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాలనీలలో ఉన్న సిసి కెమెరాలు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి మరి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించ వచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతా యన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవదానికి అవకాశం ఉంటుందని తెలిపారు.వనపర్తి టౌన్ లోని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను, పెద్దలను ఎస్పీ ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించి, ఘనంగా సన్మానించడం జరిగింది వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, క్రిష్ణ,వనపర్తి టౌన్ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ , శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘోర విషాదం..

**-సముద్ర స్నానానికి వెళ్లి ఆరుగురు గల్లంతు**

**టీ మీడియా, జనవరి 16, సింగరాయకొండ:**
పండగపూట ఘోర విషాదం చోటు చేసుకుంది. కుర్రకారు కొందరు సరదాగా సముద్ర స్నానానికి వెళ్లి అలల తాకిడికి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. ఆరుగురు యువతీ యువకులు సముద్రంలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారిలో ఒకరిని జాలర్లు కాపాడగా.. మరో ముగ్గురి మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు వచ్చాయి. మిగతా ఇద్దరి ఆచూకీ తెలియరాలేదు. ఈ షాకింగ్ ఘటన ప్రకాశం జిల్లా సింగరాయకొండలో గురువారం (జనవరి 16) చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..
సింగరాయకొండ మండలం పాకల బీచ్‌కు నిత్యం సందర్శకుల తాకిడి కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఈ క్రమంలో సంక్రాంతి సందర్భంగా పలువురు సందర్శకులు సముద్ర స్నానాలకు వస్తున్నారు. అయితే సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన కొందరు విద్యార్థులు గురువారం సముద్ర స్నానానికి వెళ్లారు. వారంతా కాసేపు సముద్రంలో ఆడుకుంటూ ఉండగా.. ఇంతలో వారంతా సముద్రంలో గల్లంతయ్యారు. మొత్తం ఆరుగురు అమ్మాయిలు, అబ్బాయిలు సముద్రంలో కొట్టుకుపోయినట్లు సమాచారం. వెంటనే సమాచారం అందుకున్న మెరైన్ పోలీసులు.. స్థానిక మత్స్యకారుల సాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వారిలో ఇద్దరు అమ్మాయిలు, యువకుడి మృతదేహాలు లభ్యం కావడంతో కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మిగతావారి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.మృతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. గల్లంతైన మరో ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు.

## పోలీసులపై కాల్పులు జరిపిన దొంగల ముఠా

**- ఉదయం ఏటీఎం డబ్బులు చోరీ చేసిన గ్యాంగ్**

**టీ మీడియా, జనవరి 16,హైదరాబాద్:**
ఉదయం బీదర్?లో ఏటీఎంలో డబ్బులు జమచేసే వాహనంపై దాడి చేసి దోచుకున్న బీదర్‌లో దొంగలు హైదరాబాద్?లోనూ కలకలం సృష్టించారు. దొంగలను వెతుక్కుంటూ వచ్చిన బీదర్ పోలీసులపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా, ముఠాలో ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.

**రాయపూర్? వెళ్లేందుకు ప్లాన్**
అఫ్జల్‌గంజ్‌లో సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితులిద్దరు రాయ్?పూర్ వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నారు. సాయంత్రం వారు బస్ కోసం ఉన్న సమయంలో పోలీసులు రావడంతో వారిపై ఫైరింగ్ జరిపారు. ముఠా జరిపిన కాల్పుల్లో ట్రావెల్స్ మేనేజర్ జహంగీర్ కడుపులోకి బుల్లెట్ దిగింది. మరో వ్యక్తికి కూడా బుల్లెట్ తగిలింది. జహంగీర్?ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.ప్రత్యక్ష సాక్షి అహ్మద్ చెప్పిన ప్రకారం "మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు వచ్చి రోషన్ ట్రావెల్స్?లో మూడు టికెట్లు రాయపూర్?కు బుక్ చేశారు. తిరిగి సాయంత్రం ఏడు గంటలకు ట్రావెల్స్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ నుంచి మేము వారిని మినీ బస్సుల్లో బస్సులు ఆగే స్థలం వద్దకు తరలించడానికి సిద్ధమయ్యాం. ఇదే సమంయలో మా సిబ్బంది అనుమానంగా ఉన్న బ్యాగేజీ తనిఖీ చేస్తారు. అదే క్రమంలో రాయపూర్?కు వెళ్తున్న నిందితుల బ్యాగేజీలను కూడా తనిఖీ చేస్తుండగా వారు డబ్బులు తీసి మా సిబ్బందికి ఇవ్వడానికి ప్రయత్నించారు ఈ క్రమంలో అదే మినీ బస్సులో ఉన్న కర్ణాటక పోలీసులు తాము పోలీసులమని సిబ్బందికి చెప్పారు. ఇంతలోనే ఆ ముగ్గురు బ్యాగులో నుంచి తుపాకీ తీసి కాల్పులు జరపారు. దీంతో మా మేనేజర్ జహంగీర్?కు పొత్తికడుపుతో పాటు కాలికి గాయాలయ్యాయి."

**పోలీసుల అదుపులో ఓ నిందితుడు**
**సమాచారం** అందుకున్న ఈస్ట్ జోన్ డీసీపీ ఘటన స్థలానికి చేరుకున్నారు. మొత్తం ముగ్గురు నిందితులు కాగా ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగతావారిని పట్టుకునేందుకు హైదరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. ఉదయం ఇద్దరు సభ్యులున్న ఈ గ్యాంగ్ ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై కాల్పులు జరిపి రూ.93 లక్షలున్న నగదు?తో పరారయ్యారు. ఈ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డ్ ప్రాణాలను కోల్పోయారు. వారిని వెతుక్కుంటూనే బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.

